క్లుప్తంగా

జీవాలకు టీకాలు వేయించాలి



వంగపల్లిలో టీకా పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ హనుమంతరావు

యాదగిరిగుట్ట రూరల్: జీవాలకు నీలి నాలుక, మూతి వాపు టీకాలను క్రమం తప్పకుండా వేయించాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో చేపట్టిన బ్లూటాంగ్ వ్యాక్సిన్ క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూగ జీవాలకు వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా కాపరులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గొర్రెల కాపరులు కలెక్టర్‌ను గొంగడి, గొర్రె పిల్లలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పశువైద్యాధికారి మోతిలాల్ పాల్గొన్నారు.

స్వర్ణగిరి క్షేత్రంలో సుదర్శన నరసింహ హోమం



పూజలో పాల్గొన్న భక్తులు

భువనగిరి : పట్టణశివారులోని స్వర్ణగిరి క్షేత్రంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గురువారం సుదర్శన నరసింహ హోమం నిర్వహించారు. అంతకు ముందు ఉదయం ఆలయంలో స్వామి వారికి సుప్రభాత సేవ, తోమాల సేవ, సహస్రనామార్చన సేవ, నిత్య కళ్యాణ మహోత్సవం, తిరుప్పావడ సేవ, మధ్యాహ్నం సుమారు 3వేల మంది భక్తులకు అన్నదాన ప్రసాద వితరణ,సాయంత్రం, తిరువీధి ఉత్సవ సేవ నిర్వహించారు.

శివాజీ యూత్ ఆధ్వర్యంలో శ్రమదానం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం శివాజీ యువజన మండలి ఆధ్వర్యంలో శ్రమదానం చేశారు. పాఠశాల ఆవరణలో పెరిగిన గడ్డికి గడ్డిమందు పిచికారి చేయించారు. కార్యక్రమంలో ఎంఈఓ కొత్త మహదేవ రెడ్డి, యువజన మండలి అధ్యక్షుడు మజ్జిగ నరేష్, ప్రధాన కార్యదర్శి తొండల అనిల్‌కుమార్‌తో పాటు సభ్యులు మురారిశెట్టి వెంకటేశ్వర్లు, మల్ల క్రాంతి, కోరె మహేష్, నాతి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

పాల సంఘం చైర్మన్‌గా వట్టిపల్లి సుధాకర్



సుధాకర్

వలిగొండ : మండలంలోని పహిల్వాన్‌పురం గ్రామంలో గురువారం పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల సంఘం చైర్మన్‌గా వట్టిపల్లి సుధాకర్‌ను ఎన్నుకున్నారు. సంఘం డైరెక్టర్లుగా రాగీరు మల్లేష్, వనగంటి మహేష్, ఏనుగు మాధవరెడ్డి, బందారపు మహేశ్వరీ, ముడుపు బుచ్చిరెడ్డి, పల్లపు పద్మ,లక్ష్మయ్య, గుర్రం రాజశేఖర్‌రెడ్డిలను ఎన్నుకయ్యారు.

ఇస్మాయిల్ స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగిస్తాం

భువనగిరిటౌన్ : ఇస్మాయిల్ స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగిస్తామని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం సీపీఎం నాయకుడు ఎండీ ఇస్మాయిల్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకుడు మాయ కృష్ణ, రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ, రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టి పల్లి అనురాధ, మాటూరి బాలరాజ్, జయరాములు, పట్టణ కల్లూరి నాగమణి, వల్దాస్ అంజయ్య ఉన్నారు.

చేతి వృత్తిదారులను ఆదుకోవాలి

భువనగిరిటౌన్ : చేతి వృత్తిదారుల సంక్షేమానికి నిధులు కేటాయించి ఆదుకోవాలని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ బోలగాని జయరాములు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో చేతి వృత్తిదారుల భవన్‌లో దయ్యాల నరసింహ అధ్యక్షతన చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. చేతి వృత్తి దారుల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో మాటూరు వడ్డెబోయిన వెంకటేష్, దుంప సుదర్శన్, వత్తి సంఘాల గాజుల ఆంజనేయులు,బత్తిని భిక్షపతి, కొక్కొండ లింగయ్య,కొండే శ్రీశైలం, చేన్న రాజేష్,మద్దె పురం బాల నరసయ్య, మచ్చ భాస్కర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముఖ గుర్తింపుతో పింఛన్లు పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని పింఛన్ దారులకు ఫేస్ రికగ్నేషన్(ముఖ గుర్తింపు) ద్వారా పింఛన్ అందజేసే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఫేస్ రికగ్నేషన్‌కు ఒక్కొక్కరికి సుమారు 5 నిముషాల సమయం పడుతుండటంతో పింఛన్‌దారులు ఇబ్బందులు పడుతున్నారు. జరుగుతుందని అర్వపల్లి ఎస్‌పీఎం దయాకర్ తెలిపారు.

వలస కూలీలకు ఉపాధి

- వ్యవసాయ కూలీలకు పెరిగిన డిమాండ్
- ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొస్తున్న రైతులు
- 4నెలలు ఉపాధి దొరుకుతుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్న వలస కూలీలు



మోటకొండూర్‌లో పత్తి చేనులో కలుపుతీస్తున్న వలస కూలీలు

మోటకొండూర్: మండలంలో వ్యవసాయ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే ఎక్కువ మంది రైతులు పత్తిని సాగుకే మొగ్గు చూపుతున్నారు. దీంతో పత్తి సీజన్ మొదలైతే చాలు కూలీలకు ఫుల్ డిమాండ్ ఉంటుంది. విత్తనాలు విత్తిన నాటి నుంచి పత్తి చేతికి వచ్చే వరకు కూలీల కొరత రైతులను వేధిస్తుంది. దీంతో మండల కేంద్రంతో పాటు సికింద్రనగర్, కాటేపల్లి, ముస్త్యాలపల్లి, వీరవెల్లి, చందుపట్ల గ్రామాలకు చెందిన పలువురు రైతులు కూలీల కొరతను అధిగమించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి కూలీలను తీసుకొస్తున్నారు. ఏపీలోని గుంటూరు, ప్రకాశం జిల్లాల నుంచి కూలీలను తీసుకొచ్చి పత్తి, ఇతర పంటల సాగు పనులు చేయిస్తున్నారు. దీంతో కూలీల కొరత తీరడంతో పాటు వలస కూలీలకు ఉపాధి లభిస్తోం ది. ప్రస్తుతం మండలంలో ఇతర రాష్ట్రాలకు చెందిన సుమారు వేయి మంది కూలీలను వ్యవసాయ పనుల కోసం రైతులు ఇక్కడికి తీసుకొచ్చి పనులు చేయిస్తున్నారు.

నాలుగునెలల పాటు ఉపాధి

మండలానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పలు జిల్లాల నుంచి కూలీలు పత్తి పనికి వలస వచ్చారు. ఒక్కో పల్లెలో వంద మందికి పైగానే కూలీలు వచ్చారు. పది నుంచి 20మంది ఒక బృందంగా ఏర్పడి నాలుగు నెలలపాటు ఇక్కడే ఉండి పనులు ముగిశాక సొంతూళ్లకు వెళ్లిపోతున్నారు. రోజుకు ఒక కూలీకి రూ.500 చెల్లిస్తుండడంతో ఉత్సాహంగా పనులు చేస్తున్నారు. ఖర్చులన్నీ పోను నాలుగు నెలలకు ఒక్కొక్కరికీ రూ.30–రూ.40 వేల వరకు ఇంటికి తీసుకుని వెళ్తున్నామని కూలీలు చెబుతున్నారు. పత్తి సాగు మొదలు పత్తి చేతికి వచ్చే వరకు నాలుగు నెలల పాటు ఉపాధి దొరుకుతుందని వలస కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక కూలీలకు తగ్గిన డిమాండ్.

పెద్ద రైతులు దాదాపు ఇతర ప్రాంతాలను నుంచి కూలీలను తీసుకొస్తుండడంతో స్థానికంగా ఉన్న కూలీలకు డిమాండ్ తగ్గింది. ఒకప్పుడు రైతులకు కూలీలు దొరకక ఎక్కువ డబ్బులు ఇస్తామని రైతుల మధ్య పోటీ ఉండేది. రాను రాను వలస కూలీలు పెరగడంతో కూలీల రేట్లు తగ్గడంతో పాటు పని కూడా దొరకడం లేదని స్థానిక కూలీలు వాపోతున్నారు.

30మంది కూలీలను తీసుకొచ్చాం



"నాకు ఉన్న 5 ఎకరాలతో పాటు మరో 20 ఎకరాలు కౌలుకు తీసుకుని సాగు చేస్తున్నాను. నాతో పాటు మరో రైతు 20 ఎకరాలు సాగు చేస్తున్నాడు. వర్షం కురిసిన సమయంలో కూలీలు దొరకక సాగుకు చాలా ఇబ్బంది పడాల్సి వస్తోంది. దీంతో ఆంధ్రా నుంచి వలస కూలీలను 30 మందిని తీసుకొచ్చాం. దీంతో కూలీల కొరత తీరింది.

– బుగ్గ భాస్కర్, రైతు, మోటకొండూర్

ఉపాధి దొరుకుతుంది



"నా పేరు గొట్టిముక్కుల బొర్రయ్య. మాది ప్రకాశం జిల్లా ఎర్రగుంటపాలం నియోజకవర్గం పుల్లల చెరువు మండలం గంగవరం గ్రామం. ఈ ప్రాంతానికి గత 5 సంవత్సరాలుగా పత్తి సీజన్‌లో కూలీకి వస్తున్నాను. అప్పుడు 20 మంది వచ్చే వాళ్లం. ఇప్పుడు 40 మంది కూలీలు వచ్చాం. 4 నెలల పాటు పని దొరుకుతుంది. మాకు పరిచయం అయిన రైతులు మమ్మల్ని ప్రతి ఏటా పిలుస్తారు. వచ్చే కిరాయి వాళ్లు పెట్టుకుంటే పోయేప్పుడు కిరాయి మేము భరిస్తాం. రోజుకు ఒకరికి రూ. 500 కట్టిస్తారు. నాలుగు నెలల పాటు పని దొరుకుతుండడం సంతోషంగా ఉంది.

– గొట్టిముక్కుల బొర్రయ్య, వలస కూలీ

నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని విరమించుకోవాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రయత్నిస్తున్న నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని వెంటనే విరమించుకోవాలి బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షంగౌడ్ డిమాండ్ చేశారు. నూతన ఎక్సైజ్ పాలసీ విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం తహసీల్దార్, సీఐలకు వేర్వేరుగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం టెండర్లలో పోటీ తత్వాన్ని పెంచి ఆదాయాన్ని సంక్షేమ పథకాలను వినియోగించిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు అనేక మాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక మాత్రం పల్లెపల్లెకు మద్యాన్ని పారించే ప్రయత్నాలు చేయడం సిగ్గుచేటన్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మద్యానికి బానిసలను చేయాలనుకోవడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల, మున్సిపల్ అధ్యక్షులు కైరంకొండ అశోక్, కడారి కల్పనయాదవ్, నాయకులు బత్తుల జంగయ్య, ఉబ్బు బిక్షపతి, కట్ట కృష్ణ, వనం ధనుంజయ్య, బుడ్డ సురేష్, వంగాల రమాకాంత్, సదానంద్, సప్పిడి లింగారెడ్డి, గుండెబోయిన వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు



తనిఖీలు చేస్తున్న అధికారులు

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట పట్టణంలో ఎరువుల దుకాణాలను గురువారం జిల్లా వ్యవసాయాధికారి నీలిమ హెచ్చరించారు. ఎరువులు కృత్రిమ కొరత సృష్టించినా, నిర్ణయించిన ధర కంటే అధిక రేట్లకు మందులు అమ్మినా డీలర్లపై చర్యలు ఉంటాయని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఎరువులను అందజేయాలన్నారు. ఆమె వెంట ఏఓ సుధారాణి పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత

చౌటుప్పల్ : పరిసరాల పరిశుభ్రత ప్రతిఒక్కరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రామ్ రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని చౌటుప్పల్, తంగడపల్లి గ్రామాల్లోని పలు వార్డుల్లో గురువారం ఆయన పర్యటించారు. తంగడపల్లిలో చేయూత పింఛన్‌దారులకు నూతనంగా ఏర్పాటు చేసిన ఫేస్ రికగ్నేషన్ అమలు తీరును పరిశీలించి పింఛన్లు పంపిణీ చేశారు. ఆయా వార్డుల్లో మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరు ఇళ్లలో మొక్కలు నాటుకోవాలని సూచించారు. అనంతరం బాలికల గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, రేణుకుమార్, వార్డు ఆఫీసర్లు రాజేందర్, రాజు, కిరణ్, రాణి పాల్గొన్నారు.

చివరి ఆయకట్టుకు సాగు నీరందిస్తాం



ధర్మారెడ్డిపల్లి కాలువ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : ధర్మారెడ్డిపల్లి కాలువ చివరి ఆయకట్టు భూములకు సాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. గురువారం మండలంలోని సిరిపురం, వెల్లంకి, సర్నేనిగూడెం శివారులలో రూ 123.98 కోట్ల వ్యయంతో జరుగుతున్న ధర్మారెడ్డిపల్లి ఆధునీకరణ పనులను రెవిన్యూ, ఇరిగేషన్, సీపీడీసీఎల్ అధికారులతో కలిసి పరిశీలించారు. రైతులతో మాట్లాడి కాలువ ఆధునీకరణ పనులకు సహకరించాలని కోరారు. గతంలో పరిహారం అందని భూములకు సంబంధించి ప్రస్తుతం పట్టాదారులను గుర్తించి సాధ్యమైనంత త్వరగా డబ్బులు చెల్లించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో పనుల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. కాలువ పనులకు ఆటంకం కలుగకుండా అవసరమైన చోట విద్యుత్‌లైన్లను మార్చాలని సీపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. భూ సర్వే, పరిహారం చెల్లింపు విషయంపై రెవెన్యూ అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రైతులకు ఇబ్బంది కలిగించొద్దని సూచించారు. ఆయనవెంట చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, ఐబీ ఈఈ మనోహర్, డీఈ కె.కృష్ణారెడ్డి, సీపీడీసీఎల్ డీఈ మల్లికార్జున్, భూ సేకరణ స్పెషల్ డిప్యూటీకలెక్టర్ జగన్నాదరావు, స్పెషల్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ గోపాలకృష్ణ, ఏఈలు కోటేశ్వర్‌రావు, బల రాం తరుణ్‌తేజ పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, మార్కెట్ వైస్‌చైర్మెన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పనులు పూర్తిచేయాలి

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్ : పెండింగ్‌లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణ పనులను త్వరితగతి పూర్తి చేయాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇళ్లను గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5,6,7 తేదీల్లో ఢిల్లీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి రూ.43 కోట్లు కేటాయించారని, మొదటి దశగా రూ.10 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. రూ.200 కోట్లతో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ శంకుస్థాపనకు, రూ.8 కోట్ల వ్యయంతో పూర్తిచేసిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ప్రారంభోత్సవానికి సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు తెలిపారు.

స్థల సేకరణ పూర్తి చేయాలి

గ్రామాల్లో రెసిడెన్షియల్ పాఠశాలల ఏర్పాటుకు స్థల సేకరణ చేసి ఫైనల్ వెరిఫికేషన్ చేపట్టాలని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాలులో కలెక్టర్ హనుమంతరావు, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. పోచంపల్లి, వలిగొండ, భువనగిరి కేంద్రాల్లో రెసిడెన్షియల్ స్కూల్స్, భువనగిరి లో డిగ్రీ కళాశాలలు, సబ్ స్టేషన్ లు ఏర్పాటు కోసం అధికారులు యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవైస్‌చిస్తీ, మున్సిపల్ కమిషనర్ రామలింగం, డీఈ కొండల్‌రావు, మున్సిపల్ మాజీ చైర్మన్లు పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బర్రె జహంగీర్, వెంకటేష్, నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, మజహార్, శివానంద్ ఉన్నారు.

ఎమ్మెల్యేకు వినతులు

పట్టణంలోని 700 సర్వే నంబర్‌లో పట్టాలు ఇచ్చిన లబ్ధిదారులకు స్థలం చూపించాలని కోరుతూ సీపీఎం పార్టీ నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ ఉన్నారు. మున్సిపల్ కార్మికులకు నెల వేతము రూ 26వేలు ఇవ్వాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వెంకటేశం, రాంచందర్, రవి, భిక్షపతి, క్రాంతి కుమార్, రాణి, యాదగిరి ఉన్నారు.

పౌర హక్కులను కాపాడాలి



మోత్కూరు : సమావేశంలో మాట్లాడుతున్న దాసరి తిరుమలేష్

భువనగిరి : పౌర హక్కులను కాపాడడం ప్రతిఒక్కరి బాధ్యత అని జిల్లా ఎస్టీ, ఎస్సీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బర్రె సుదర్శన్, కళ్యాణ్ అన్నారు. గురువారం మండలంలోని అనాజీపురం గ్రామంలో జరిగిన పౌర హక్కుల దినోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రమాదేవి, సోషల్ వర్కర్ కోడారి వెంకటేశం, హెచ్‌డబ్ల్యూవో నాగసైదులు, పంచాయతీ కార్యదర్శి బట్టు క్రాంతి,వెంకటేశం, బోగ పుష్ప, మైలారం పద్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

అంటరానితనాన్ని రూపుమాపాలి

మోటకొండూర్: సమాజంలో అంటరానితనాన్ని రూపుమాపడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిప్యూటీ తహసీల్దార్ జయమ్మ అన్నారు. గురువారం మండలంలోని దిలావర్‌పూర్ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అశోక్, ఆనంద్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కుల వివక్ష చూపొద్దు

మోత్కూరు : ఎస్సీ, ఎస్టీలపై కుల వివక్ష చూపొద్దని ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ జిల్లా మెంబర్ దాసరి తిరుమలేష్ అన్నారు. మోత్కూరు మండలంలోని అనాజిపురం గ్రామంలో గురువారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు హక్కులుగా వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తహసీల్దార్ పి.జ్యోతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ సి.వెంకటేశ్వర్లు, ఎంఈఓ గోపాల్‌రెడ్డి, వైద్యాధికారి హేమంత్‌కుమార్, శ్రీనివాస్, ఏఎస్ఐ శ్రీను, రాజాలు బాయి, హెడ్ కానిస్టేబుల్ నర్సింహ పాల్గొన్నారు.

బోనాల మహోత్సవం



బోనాల వేడుకలో విద్యార్థులు, ఉపాధ్యాయులు

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో గురువారం బోనాల మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వీణాఅనిల్‌కుమార్‌రెడ్డి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలి

యాదగిరిగుట్ట రూరల్: బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించాలని యాదాద్రి డివిజన్ ముస్కాన్ టీమ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆనంద్ నాయక్ అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం వారి విద్యాభివృద్ధికి తోడ్పడుదాం అనే నినాదంతో గురువారం అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలను పనిలో పెట్టుకోవద్దన్నారుర. పిల్లల చదువులకు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజు నాయక్, రవితేజ, అశోక్, క్రిష్ణ భవాని, హరిబాబు, అశ్విని పాల్గొన్నారు.

ఘనంగా తీజ్ వేడుక



గిరిజనులతో కలిసి తీజ్ వేడుకలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అయిలయ్య

బొమ్మలరామారం : మండలంలోని లక్ష్మీతండా, భూక్యా తండాల్లో గురు వారం తీజ్ వేడుకలను నిర్వహించారు. మొలకల బుట్టలతో సాంప్రదాయ నృత్యాలు చేశారు. పాడి పంట, పశు సంపదలు సుభిక్షంగా ఉండాలని కోరుతూ పూజలు చేశారు. వేడుకలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొని పూజలు చేశారు.అంతకు ముందు మండల కేంద్రంలో పీర్ల కొట్టం నిర్మాణానికి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, మర్రి కృష్ణారెడ్డి, భగవంతరెడ్డి, శ్రీరాములు నాయక్, ధనావత్ సునీత, రాంపల్లి మహేష్ గౌడ్, సత్యనారయణ, శ్రీకాంత్, శ్రీనివాస్, మైలారం యాదమ్మ, రాజు నాయక్ పాల్గొన్నారు.

పింఛన్‌దారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



ఆలేరురూరల్ : మాట్లాడుతున్న చంద్రస్వామి

ఆలేరురూరల్ : ఎన్నికల సమయంలో పింఛన్ దారులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నారు. గురువారం మండలంలోని కొలనుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన పింఛన్ దారుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అగస్టు 13న హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగే పెన్షన్ దారుల మహాగర్జన నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట పోరాట సమితి నాయకులు, ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు తిప్పారపు మల్లేష్, బండ జహాంగీర్, యాదగిరి, సత్తయ్య, రాజయ్య, రామకృష్ణ, సోమయ్య, బాలయ్య, లక్ష్మి, భిక్షపతి, సుగుణ, కమలమ్మ, అర్చన, పద్మ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహా గర్జనను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం): హైదరాబాద్‌లో ఈ నెల 13న నిర్వహించనున్న పింఛన్‌దారుల మహాగర్జనను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన వికలాంగులు, వృద్ధులు, వితంతువుల చేయూత పింఛన్‌దారుల చైతన్య మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు మందుల లింగస్వామి, యాస వెంకట్‌రెడ్డి, గట్టు రాములు, మధుసూదన్‌రెడ్డి, లోడి శ్రీనువాస్, పంజాల పెంటయ్య, పంజాల యశోద తదితరులు పాల్గొన్నారు.

యోగా, ధ్యానంతో ఒత్తిడిని జయించొచ్చు

భూదాన్‌పోచంపల్లి : యోగా, ధ్యానంతో ఒత్తిడిని జయించొచ్చని హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ట్రైనర్స్ అనిల్, సోమేశ్వరీ అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హార్ట్ ఫుల్‌నెస్ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక ఉల్లాసం, వికాసం, నైపుణ్యాలు, జ్ఞాపకశక్తి పెంపుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒత్తిడిని దూరం చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. శారీరక ధృడత్వాన్ని పెంపొందించేందుకు మంచి ఆహారం తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేశ్ రెడ్డి, స్టూడెంట్ కౌన్సిలర్ సంతోష్‌కుమార్, అధ్యాపకులు తులసి, రాజేశ్వరమ్మ, జ్యోతి, వెంకట్‌రెడ్డి, శివశంకర్, సాయివర్ధన్, వెంకటేశం, స్వాతి, శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

అక్రమ మట్టి తవ్వకాలపై విచారణ

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామంలో గోల్డెన్ ఫారెస్టు భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలపై గురువారం ఉమ్మడి నల్లగొండ జిల్లా మైనింగ్ అధికారులు విచారణ చేపట్టారు. అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు జరిపినప్పుడు అధికారులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని కార్యదర్శిని ప్రశ్నించారు. తవ్వకాలపై పూర్తి స్థాయి విచారణ చేశామని నివేదికను ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు.

వెలుగు ఏపీఎంగా మీనా

బీబీనగర్ : బీబీనగర్ మండల వెలుగు ఏపీఎం మీనా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వహించిన శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా డీఆర్‌డీఓ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

రిజర్వేషన్ల పేరుతో మోసం

మోత్కూరు : రిజర్వేషన్ల పేరుతో బీసీలను మోసం కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. ఆయన వెంట బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి అన్నెపు సత్యనారాయణ, కార్యదర్శి ముత్తినేని తిరుమలేష్, నాయకులు నరుకుడుబిందెల శ్రీను, టంగుటూరి వెంకన్న ఉన్నారు.

డ్రోన్ వినియోగంపై అవగాహన

తుర్కపల్లి: మండలంలోని దత్తాయిపల్లి గ్రామంలో సాగులో డ్రోన్ వినియోగంపై గురువారం రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డ్రోన్ ట్రైనర్ స్టీఫెన్, యోగేష్ ఏఈఓలు జెస్సీ, తిరుమలరావు, రైతులు రాజయ్య, ప్రభాకర్, సందీప్ శర్మ, ప్రభాకర్‌రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాలుగు దుకాణాల్లో చోరీకి యత్నం

రాజాపేట : మండలంలోని రఘునాథపురం గ్రామంలోని నాలుగు దుకాణాల తాళాలు పగులగొట్టి చోరీకి యత్నించిన సంఘటన జరిగింది. వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బిజ్జాల ఈశ్వర్ మెడికల్ షాపు, బిజ్జాల నర్సింహులుకు చెందిన మీసేవ, కీసరి శ్రీకాంత్, కొండం కిరణ్‌లకు చెందిన హోటల్స్ తాళాలను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారు. గురువారం ఉదయం వచ్చి చూసేసరికి దుకాణాల తాళాలు పగులగొట్టి ఉండడంతో చోరీకి యత్నించినట్లు గుర్తించారు. అయితే దుకాణాలను తెరిచి లోపలికి వెళ్లకపోవడంతో నగదు, వస్తువులు పోలేదు. దీనిపై పో లీసులను వివరణ కోరగా చోరి యత్నానికి సంబంధించి ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఆత్మరక్షణకు కరాటే దోహదం

చౌటుప్పల్ : ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని ఎస్ఐ విజయ్‌భార్గవ్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో ఏర్పాటు చేసిన కరాటే, కుంగ్‌ఫూ పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండి చదువు లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిలివేరు ధనలక్ష్మి, ప్రిన్సిపల్ సిలివేరు శ్రీనివాస్, బొడ్డు పరమేష్, లింగస్వామి, రాజు, నిరంజన్, బాలకృష్ణ, రాజేష్, జ్యోతి, రజిత, నవ్య, జ్యోతి, భాగ్యలక్ష్మి, రాణి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల లింగస్వామి తన కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుదర్శన్, లింగస్వామి, ప్రవీన్, విష్ణు, కృష్ణ, సుర్వి అశోక్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

సబ్సిడీ యంత్ర పనిముట్లు

రామన్నపేట : వ్యవసాయ యాంత్రీకరణ ఎస్ఎంఏఎం పథకం 2025–26 కింద మండలానికి 103 పనిముట్లు మంజూరైనట్లు మండల వ్యవసాయాధికారి ఎజాజ్ అలీఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్ప్రే పంపులు 77, పవర్ స్ప్రేయర్లు 12, రోటవేటర్లు 4, విత్తనం, ఎరువులు వేసే యంత్రం 1, ట్రాక్టర్‌తో డిస్క్‌హారో కల్టివేటర్, ప్లవ్, కేజీ వీల్స్ 4, బండ్ ఫార్మర్ 1, బ్రష్ కట్టర్ 1, పవర్‌టిల్లర్ 1, గడ్డి కట్టే యంత్రం 2 చొప్పున మంజూరైనట్లు పేర్కొన్నారు. 91 పరికరాలు జనరల్ రైతులకు, 11ఎస్సీలకు, 1 ఎస్టీలకు కేటాయించినట్లు తెలిపారు.

చదువుకున్న పాఠశాలకు బస్సు బహూకరణ



బస్సును బహూకరిస్తున్న శ్రీధర్ రెడ్డి

భువనగిరి: పట్టణంలోని శ్రీ వాణి విద్యాలయానికి రూ. 24 లక్షల విలువ గల బస్సును పాఠశాల పూర్వ విద్యార్థి పిన్నపురెడ్డి శ్రీధర్‌రెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీవాణి విద్యా సమితి అధ్యక్షుడు పులిమామిడి బాలకృష్ణారెడ్డి, రాష్ట్ర హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సద్ది వెంకట్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, ప్రసాద్, ప్రిన్సిపల్ నర్సింహారెడ్డి, మాధవరెడ్డి, మంచికంటి వెంకటేశం,కన్నయ్య, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరసన దీక్ష పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరి : హైదరాబాద్‌లో ఈ నెల 4,5,6వ తేదీల్లో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన దీక్షలకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం పట్టణంలోని రహదారి బంగ్లాలో జాగృతి జిల్లా ఇన్‌చార్జ్ రామకోటి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాలకృష్ణ, శ్రీకాంత్, సంతోష్, చక్రవర్తి, ప్రభాకర్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను గురువారం మండల ప్రత్యేకాధికారిణి జయశ్రీ పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని సూచించినారు. ఆమె వెంట ఎంపీడీఓ ప్రమోద్‌కుమార్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.